DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS,
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

సంపుటం 11 సంచిక 322

స్థాపితం 1925 రిజిష్టరు నంబరు 46

గోలకొండపత్రిక

5-12-1958 హైదరాబాద్ శుక్రవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

4 పేజీలు
7 నయా పైసలు

100761

గౌరవనీయ నవాబ్ మెహదీ నవాబ్ జంగ్ చే
నేడు సా॥ 4-0 గం. కు ప్రారంభోత్సవము
జరుపబడును.
ఒమేగా కేఫ్ &
ప్రొవిషన్ స్టోర్స్
ఖైరతాబాద్ రైల్వే స్టేషన్ ప్రక్కన.

ఇతర ఆదాయాలపైకూడా పరిమితులు

మద్రాసు, డిసెంబరు 4: దేశంలో భూమికి పరిమితి నిర్ణయించడంతో వెనువెంటనే వ్యవసాయేతర ఆదాయాలపై కూడా పరిమితుల్ని నిర్ణయించాలని నేడిక్కడికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుకు భూసంస్కరణలపై ఒక తెలుగు పుస్తకం అందిస్తూ మిశ్రమలక్షిన సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు. మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ దక్షిణ భారత జర్నలిస్టుల సంఘం ఏర్పాటు చేసిన యీసభకు అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రభుత్వాలు భూసంస్కరణలపై బిల్లుల్ని తెస్తున్నందున కాంగ్రెసు సంస్థ యితర ఆదాయాలపై పరిమితుల నిర్ణయం విషయాన్ని ఆలోచించాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. 1959 లో ఆంధ్రప్రదేశ్ లో భూసంస్కరణల బిల్లు ఆమోదించబడుతుందన్నారు.

ఈపంటకాలంలో 20లక్షల టన్నులబియ్యం నిల్వకుసంకల్పం

అధికాహారోత్పత్తికి రైతుల సాయం అవసరం

ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకొన్నా వీరివల్లనే ప్రయోజనం సిద్ధించగలదని ముఖ్య మంత్రి

నిజామాబాద్, డిసెం 4

రైతులు జాతికి జీవన ప్రదాతలు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధిపరచబడి వారికి అన్ని సౌకర్యాల విస్తరించడం అవసరం అని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు అన్నారు. ఆహార ధాన్యాల ఉత్పత్తిని బాగా పెంచాలని వీరు రైతులకు విజ్ఞప్తి చేశారు.

నిజామాబాద్ జిల్లా రుద్రూర్ లో వ్యవసాయ పరిశోధనా కేంద్ర రజతోత్సవాల సందర్భంగా రైతుల సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి రైతులు సహకరించినంతవరకు ప్రభుత్వం అధికాహారోత్పత్తికి ఎన్ని చర్యల తీసుకొన్నా అవి ఫలవంతం కాలేవన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యవసాయమంత్రి శ్రీ వి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి ఇంకా ఇలా పేర్కొన్నారు:-

రైతుల శ్రేయస్సుపైనే దేశ అభివృద్ధి ఆధారపడి ఉండగలదని అంతా అంగీకరిస్తున్నారు రుద్రూర్ వ్యవసాయ పరిశోధనా కేంద్రం వ్యవసాయ అభివృద్ధికి ఇస్తున్న తోడ్పాటు గమనార్హమైనది- నిజామాబాద్ కు గుంటూరు ప్రాంత రైతులు వచ్చి ఈ ప్రాంతంలో వ్యవసాయాన్ని అభివృద్ధి పరచారు- ఇందుకు వీరిని అభినందించాలి. ఉత్తరప్రదేశ్, బెంగాల్ లకన్నా ఆంధ్ర డెల్టా భూములలో ఎకరానికి ఫలసాయం అధికం. అవసరమైన ఆంధ్రప్రదేశ్ ఆ రాష్ట్రాలలో ఆహారోత్పత్తికై ఇక్కడి రైతుల పంపగలదు.

వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి తమ అధ్యక్షప్రసంగంలో రైతులు ఐక్యంగా సంఘటితంగా వ్యవహరించాలని అన్నారు- పంటలు మరియు పశువుల ఇన్స్యూరెన్సు పథకాన్ని మన దేశంలో ప్రవేశ పెట్టవలసిన అవసరం గలదని ప్రజాస్వామ్య భారతంలో రైతుల దోపిడికి అవకాశాలు ఉండబోవని ప్రభుత్వానికి వారు చెల్లించే పన్నులు భారీ సంక్షేమానికై ఎంతవరకు వ్యయపరచబడుచున్నవో అడిగేహక్కు. రైతులకు కలదన్నారు. రైతులు ఇతర దేశాలలోని ఉత్పత్తి విధానాల పరిశీలించి రావాలని వారికి కావలసిన ఎరువులను ఇతర సౌకర్యాలను ప్రభుత్వం సకాలంలో అందచేయాలని అన్నారు. వ్యవసాయ పరిశోధనాకేంద్రాలను రైతులు తమ దేవాలయాలుగా భావించాలని సలహా ఇచ్చారు.

కేరళలో కాంగ్రెసు నాయకులు 'అయూబ్ తత్వం' ప్రదర్శిస్తున్నారట

అసెంబ్లీలో కేరళ న్యాయమంత్రి ఆరోపణ

త్రివేంద్రం, డిసెం 4

కేరళలో శాంతిభద్రతలు మృగ్యమౌతున్నాయనీ రాజ్యాంగం ఉల్లంఘించబడుతున్నదనీ కావించే ప్రకటనలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలదోయడానికి జరిగే ఉద్యమ ప్రచారభాగాలేనని కేరళలో శాంతి భద్రతలకు చెందిన సమస్యయే లేదనీ నేడు కేరళ అసెంబ్లీలో చర్చలో పాల్గొంటూ న్యాయమంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. టి. చాక్కో యీ చర్చను లేవదీశారు.

ప్రచారం ద్వారా ప్రభుత్వాన్ని కూలగొట్ట ప్రయత్నించడం విఫలమౌతుందనీ ఇలా ఋతువుల వారీగా శాంతి భద్రతల సమస్యను లేవనెత్తడం ఇకనైనా మానివేయవలసిందనీ మంత్రి ప్రతిపక్ష నాయకుని కోరారు. కాంగ్రెసు సంస్థలో బాధ్యతగల పదవుల్లోఉన్న ఇద్దరు ముగ్గురు కాంగ్రెసు నాయకులు యీ మధ్య కేరళ పోలీసు అధికారుల్ని కలిసి తమకు అవసరమైనప్పుడు కోరుతామనీ సాయపడవలసిందనీ అభ్యర్థించినట్లు తెలిసింది. కేరళలో ఈ రకమైన "అయూబ్ తత్వం" ఏర్పడడం ప్రమాదకరం. ఈ రకంగా జరుగుతున్న ప్రతిపక్షాల చర్యల్ని అరికట్టేందుకు కేరళ ప్రభుత్వం తీవ్రచర్యలు గైకొంటున్నది అని శ్రీ కృష్ణయ్యర్ ప్రకటించాడు.

డా॥ చెన్నారెడ్డి ఆరోపణలు

ముఖ్యమంత్రి, అల్లూరియే గ్రూపు తత్వంగలవారు

హైదరాబాద్, డిసెం 4

ఇటీవల హైద్రాబాద్ లో జరిగిన కాంగ్రెసులోని భిన్నవాదుల సభకు అధ్యక్షత వహించిన మాజీ మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి నేడొక ప్రకటనలో గ్రూపు తత్వం ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజులే ఉన్నవన్నారు.

పార్టీలో ఉంటూనే మంత్రివర్గం, కాంగ్రెసు కమిటీ పదవులలో ఉన్నవారిలోని లోపాలకు నిరసన తెలుపడానికి అవకాశమున్నదనే కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి వ్యాఖ్యను ప్రస్తావించి శాను, తన మిత్రులూ యీవిషయమై చాల కృషిచేసి విఫలమైనామని పేర్కొన్నారు.

కాని పరిస్థితి బాగుపడలేదు, ఇంకా చెడిపోయింది. ప్రజా స్వామ్యానికే ప్రమాదం వాటిల్లేటట్లున్నది. అందువలన మా చర్య అనివార్యమైనది. జరుగుతున్న దానికంతకూ బాధ్యత పూర్తిగా శ్రీ సంజీవరెడ్డి, అల్లూరి గార్లదే.

అధిష్ఠానవర్గానికి అనేకసార్లు విజ్ఞప్తులు చేయడం జరిగిందనీ, శ్రీ మురార్జీ దేశాయ్ తో సంయుక్తంగా జరగవలసిన చర్చలకు ముఖ్యమంత్రి నిరాకరించి, దాని పై ప్రతికలకు నిందాపూర్వకమైన ప్రకటన యిచ్చారనీ డా॥ చెన్నారెడ్డి అన్నారు.

క్రమశిక్షణను గురించి ప్రసంగిస్తూ సంజీవరెడ్డి గ్రూపులో కాంగ్రెసును వ్యతిరేకించే చర్యలు బాహాటంగా అనేకం జరుగుతున్నవనీ, శాసన మండలి ఎన్నికలలో కాంగ్రెసు అధిష్ఠానవర్గం చే చర్యగైకొనబడిన అభ్యర్థిని యీ గ్రూపు బలపర్చడం అందులో ఒకటనీ ఆయనన్నారు.

శ్రీ అల్లూరి ప్రధాన కార్యదర్శిగా నియమించబడినా యీ రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితి దృష్ట్యా యీ గ్రూపు తత్వానికి ఎక్కువగా బాధ్యుడనీ, రెండో అభిప్రాయంగల వారిని ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతులలో గెంటివేయాలనుకొంటున్నాడనీ ఆయన అన్నారు. ఎ-పి-సి-సి అధ్యక్ష ఎన్నికలలో ఆయన ఒక పక్షం వహించి గ్రూపు తత్వం బాగా ఉన్నవ్యక్తి ఎన్నికయేటట్లు చేయడంలో ఆయన వహించిన పాత్ర దీనికి నిదర్శనమని డా॥ చెన్నారెడ్డి అన్నారు. (సి-టి-ఆ)

మణుగు రు. 15 కంటె ధర పెంచబడదని ప్రధాని నెహ్రూ

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 4

ప్రధాని నెహ్రూ నేడిక్కడ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రస్తుత పంటకాలంలో 20లక్షల టన్నుల బియ్యాన్ని నిల్వచేయాలని ప్రభుత్వం సంకల్పించినదన్నారు మణుగుకు రు. 15 రేటుకంటె బియ్యం సేకరణ ధరను పెంచడం జరగదని ఆయన అన్నారు. ధరను హెచ్చించాలని ధాన్యాన్ని ఉత్పత్తిచేసే కొన్ని రాష్ట్రాలు కోరినవని ఆయన వివరించారు.

తిండిగింజలకు వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలనే జాతీయాభివృద్ధి కౌన్సిల్ నిర్ణయాన్ని గట్టిగా బలపరుస్తూ యీ విషయంలో వెనుకడుగు వేసేది లేదన్నారు.

తృతీయ పంచవర్ష ప్రణాళికను ప్రస్తావించి అభివృద్ధి కార్యక్రమాలపాల్ని మందగింపజేయడం జరగదన్నారు. పార్లమెంటు, ప్రజల అభిప్రాయ సేకరణకు ఏడాదిలో ప్రణాళిక ముసాయిదా తయారవుతుందన్నారు. తృతీయ ప్రణాళికా కాలంలోకూడ భారతదేశం విదేశాల ఋణంపై ఆధారపడాలని ఆయన సూచించారు. పెద్ద పెద్ద ఋణాలు ఒకోసారి ఒక దేశ స్వతంత్ర విధానంపై ప్రభావాన్ని వేయగలవు. కాని మనం అంత పెద్ద మొత్తాల ఋణాల్ని తీసుకోవడం లేదని ఆయనన్నారు.

దేశంలో అధికోత్పత్తి సాధనకు ఆర్డ్ నెన్స్ ఫ్యాక్టరీల్ని పూర్తిగా వినియోగించుకొంటుందనిఆయనన్నారు. ప్రజలకు ఆహారం, బట్ట సరపమైన ధరలకు లభించవలసిన అవసరం ఉంది. అందుకే ప్రభుత్వ వ్యాపారంపై నిర్ణయం జరిగింది. బియ్యం సేకరణ ధర మణుగుకు రు. 15 కు పెంచాలనే అభ్యర్థనను తీవ్రంగా ప్రతిఘటించారు. బియ్యంధర పెంచబడితే మిగిలిన నిత్యావసర వస్తువుల ధరలుకూడా వాటంతటవే పెంచగవచ్చు. ప్రభుత్వం ధాన్య వ్యాపారాన్ని స్వీకరించి మధ్యవర్తుల్ని తొలగిస్తే రైతుకు, వినియోగదారునికి కూడా లాభిస్తుంది. కేంద్రరాష్ట్రప్రభుత్వాలుకలసి 21 లక్షల టన్నులబియ్యాన్ని యీసంటకాలంలో సేకరిస్తాయి ప్రభుత్వ వ్యాపార పద్ధతాన్ని అమలుజరపడానికి యిప్పుడున్న తిండిగింజల వ్యాపారులుకొందరికి లైసెన్సు లివ్వాలి ప్లాన్డ్ విజయం ఆహార సరఫరాలవిషయమై సామాన్య ప్రజల సంతృప్తిపై ఆధారపడి ఉండును. చిన్న పైజు గ్రామ సహకార సంఘాల్ని నెలకొల్పే పద్ధతాన్ని నెహ్రూ సమర్థించారు.

—...

పాట్నా, డిసెం 4

బీహార్ ఫ్లయింగ్ క్లబ్ కు చెందిన ఒక విమానం చిల్ బిలి వద్ద ప్రమాదానికి గురికాగా నేటి సాయింత్రం అందున్న ఒక పైలట్, ఒక ప్యాసింజర్ మరణించారు.

రెండు అధికార బిల్లులకు శాసనమండలి ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 4

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రిందకు వచ్చేరెండు తెలంగాణ జిల్లాలకుకూడా భూమిస్వాధీనకరణ సవరణ బిల్లును విస్తరింపజేస్తూ, జిల్లాబోర్డుల స్పెషలాఫీసర్ల గడువు డిసెంబరు 10 నుండి మరో ఏడాదిపాటు పొడిగిస్తూ నేడు రెండు అధికార బిల్లులను శాసనమండలి ఆమోదించింది.

ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు మొదటిబిల్లుపై ప్రసంగిస్తూ తెలంగాణ ప్రాంతంలో కూడా భూమి స్వాధీనకరణ 1953 లోనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు సందర్భంగా అమల్లోకి రావలసిఉందనీ కాని బిలు ఇప్పుడు ప్రవేశపెట్టబడిందనీ తెల్పారు.

శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి (కమ్యూ) సరైన నష్టపరిహారం మిస్తూ స్వాధీనపరుచుకున్న భూములవారికి పునరావాసం కల్పిస్తే చాలునన్నారు.

శ్రీ సిద్దారెడ్డి (కాం) 80 లక్షల ఎకరాల సాగుబడికి ఉద్దేశించబడిన యీ జాతీయ ప్రాజెక్టు ప్రయోజనాల ఏర్పాటు ముగిసిపోయే 23 గ్రామాలవారి సమస్యలను కూడా దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి [కమ్యూ] తెలుగును ప్రవేశపెట్టాలనుకుంటే అలా చేయజాలక పోము అన్నారు. శ్రీ ఎస్. వి. కె ప్రసాద్ [కమ్యూ] జిల్లా తాలూకా స్థాయిల్లో ప్రవేశపెట్టడంద్వారా కృషి ప్రారంభించవచ్చునని సూచించారు శ్రీ అహ్మద్ అలీఖాన్ [కాం] ఇంగ్లీషును అలాగే ఉంచడం కూడదన్నారు. శ్రీ బస్వమాణయ్య, శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు తీర్మానాన్ని బలపరిచారు. స్పెషలాఫీసరుకు బదులు కమిషనర్ వేయాలని శ్రీ రామకృష్ణరాజు సూచించారు.

శ్రీ మల్లి పూడి రాజేశ్వరరావు, శ్రీ కల్లూరు సుబ్బారావు, శ్రీమతి ఎల్లాప్రగడ సీతాకుమారి, శ్రీ పోతుల గున్నయ్య [కాం], శ్రీ మందపాటి నాగిరెడ్డి [కమ్యూ] కూడ ప్రసంగించారు.

ఈచర్చ ముగియకుండానే అసెంబ్లీ వాయిదా పడింది.

శాసనసభ్యులజీతం రు. 200; అధికారభాషగా తెలుగుప్రవేశం

అనధికార తీర్మానాలను పరిశీలిస్తూ కమిటీని, స్పెషలాఫీసరును నియమిస్తామని ముఖ్యమంత్రి

హైదరాబాద్, డిసెంబరు 4

రాష్ట్ర శాసనసభ్యుల జీతాలు-అలవెన్సులను గురించి పరిశీలించి నివేదిక సమర్పించేందుకు ఒక కమిటీని, తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టేందుకుగల పరిస్థితుల పరిశీలనకు ఒకప్రత్యేకాధికారిని నియమించగలమని నేడు రాష్ట్ర శాసనసభలో రెండు అనధికార తీర్మానాలపై ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తెలియబరిచారు.

నేడు రాష్ట్ర శాసనసభలో అనధికార తీర్మానాలు పరిశీలింపబడ్డాయి. శ్రీ ఏగూరు చిన్నప్ప (ఆంధ్ర ప్రజా పార్టీ) శాసనసభ్యుల జీతాలు-అలవెన్సులను గురించిన బిల్లు ప్రవేశపెట్టడానికి అనుమతికోరగా ముఖ్యమంత్రి ప్రభుత్వం ఏర్పాటుచేసే కమిటీ నివేదిక పరిశీలించిన అనంతరం ప్రభుత్వమే యీ విషయంలో ఒక బిల్లు ప్రవేశపెడుతుందని తెల్పారు. శ్రీ చిన్నప్ప ఈసమాధానం పిమ్మట తమ తీర్మానాన్ని ప్రవేశపెట్టలేదు.

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ్యుల జీతాలు మద్రాసు, మైసూరు, కేరళలో పలెనే ఉన్నాయనీ కాని ప్రయాణ భత్యాలుమాత్రం కేరళ మున్నగు ఇతర రాష్ట్రాలకన్న తక్కువగా ఉన్నాయనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పేర్కొని ఇప్పటికిప్పుడు తామేమీ నిర్ణయం గైకొనజాలమనీ బిల్లును సెలెక్ట్ కమిటీకికూడా పంపేబిలులేదనీ యీ పరిస్థితుల్లో ప్రతిపక్షాల ప్రతినిధులతో కూడిన ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పరచి దాని సిఫార్సులప్రకారం ఒక బిల్లును ప్రతిపాదించగలదనీ వివరించారు

శ్రీ చిన్నప్ప తన తీర్మానములో శాసనసభ్యుల జీతాలు 150 నుండి 200 కు పెంచాలని కోరారు పూర్వపు హైదరాబాద్ రాష్ట్ర శాసనసభ్యులు రు. 200 వేతనం పొందేవారు. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఆంధ్రశాసన సభ్యుల వేతనాలే స్థిరపరుపబడ్డాయి. తమని యోజక వర్గాల్లో సమర్థవంతంగా బాధ్యతల్ని నిర్వహించడానికి యీజీతాలు-ప్రస్తుత అలవెన్సులు చాలవని శ్రీ చిన్నప్ప పేర్కొన్నారు. మద్రాసులో జీవన వ్యయం కన్న హైద్రాబాద్ లో జీవన వ్యయం అధికమనీ నిర్యోజకవర్గంలో పర్యటించేందుకే ఏడాదికి వెయ్యిరూపాయలు కావాలనీ యీ ప్రతిపాదన ఇష్టంలేని వారు తమకిచ్చవచ్చినంత మొత్తాన్ని తిరిగి ప్రభుత్వానికే ఇచ్చివేయవచ్చునని శ్రీ చిన్నప్ప ప్రసంగిస్తూ తెలిపారు.

అధికారభాషగా తెలుగు

రాష్ట్రంలో అధికార భాషగా తెలుగును ప్రవేశపెట్టేందుకు గల అవసర పరిస్థితులను పరిశీలించేందుకు ఒక ప్రత్యేకాధికారిని ప్రభుత్వం నియమించ గలదని నేడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య (స్వతంత్ర పక్ష నాయకుడు) తెచ్చిన అనధికార తీర్మాన ప్రతిపాదనానుమతిపై మాట్లాడుతూ ముఖ్యమంత్రి వెల్లడించారు మన రాష్ట్రంలో తెలుగు అధికార భాష కావించబడడానికి చాల ఇబ్బందులున్నాయనీ తెలుగు తెలియని అధికారులు చాలమంది ప్రభుత్వోద్యోగులుగా ఉన్నారని తెలుగు టైపురైటర్లు మున్నగునవి లేకపోయినందున కూడా కొన్ని ఇబ్బందు లుంటాయనీ యిలా తెలుగును అధికార భాష చేయడం ఎంత ఇష్టమైన విషయమైనా ప్రస్తుతం తానా తీర్మానానికి ఆమోదించ జాలననీ ముఖ్యమంత్రి వివరించారు ముఖ్యమంత్రి సమాధానం తర్వాత తీర్మానం ఉపసంహరించుకోబడింది.

తెలుగు చాల చక్కనిభాష అనీ పాశ్చాత్య పండితులుకూడా తెలుగును అభిమానిస్తారనీ చక్కని పదసంపత్తి తెలుగులో ఉందనీ తెలుగు టైపురైటర్లు లేని లోపంవల్లనే తెలుగును అధికార భాష చేయజాల మనడం కూడదనీ శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య తన తీర్మానంపై ప్రసంగిస్తూ అన్నారు. శ్రీ కె. ఆనందరావు (కమ్యూ) ఇంగ్లీషు భాషతో ప్రమేయం లేకుండా అభివృద్ధి చెందిన దేశాలు ఎన్నో ఉన్నాయని తెల్పారు. శ్రీ వి. రత్న సభాపతి [సోష] కూడా తీర్మానాన్ని బలపరిచారు.

శ్రీ పి. రాజగోపాల నాయుడు [కాం] తమిళమే తెలుగు ప్రవేశపెట్టబడగలదా అన్న ప్రశ్నేగాని తెలుగు పనికిరాదని ఎవరూ అనడం లేదనీ శ్రీ వి. కె. నాయక్ [కాం] ఆంధ్రేతరులు తెలుగు నేర్చే వరకూ యీ విషయం వాయిదా వెయ్యాలనీ అన్నారు.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి [కమ్యూ] తెలుగును ప్రవేశపెట్టాలనుకుంటే అలా చేయజాలక పోము అన్నారు. శ్రీ ఎస్. వి. కె ప్రసాద్ [కమ్యూ] జిల్లా తాలూకా స్థాయిల్లో ప్రవేశపెట్టడంద్వారా కృషి ప్రారంభించవచ్చునని సూచించారు శ్రీ అహ్మద్ అలీఖాన్ [కాం] ఇంగ్లీషును అలాగే ఉంచడం కూడదన్నారు. శ్రీ బస్వమాణయ్య, శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు తీర్మానాన్ని బలపరిచారు. స్పెషలాఫీసరుకు బదులు కమిషనర్ వేయాలని శ్రీ రామకృష్ణరాజు సూచించారు.

శ్రీ మల్లి పూడి రాజేశ్వరరావు, శ్రీ కల్లూరు సుబ్బారావు, శ్రీమతి ఎల్లాప్రగడ సీతాకుమారి, శ్రీ పోతుల గున్నయ్య [కాం], శ్రీ మందపాటి నాగిరెడ్డి [కమ్యూ] కూడ ప్రసంగించారు.

ఈచర్చ ముగియకుండానే అసెంబ్లీ వాయిదా పడింది.

భిన్నవాదులపై చర్య తీసుకోవాలి

కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి శాసనసభా కాంగ్రెసుపార్టీ కార్యవర్గ సిఫారు

హైదరాబాదు, డిసెంబర్ 4

డా॥ చెన్నారెడ్డి మరికొందరు భిన్నవాదులు ఇప్పటికీ క్రమవిరుద్ధంగా ప్రవర్తిస్తున్న పరిస్థితిపై ఎ-ఐ-సి-సి కి రిపోర్టుచేసి చర్యతీసుకోవలసిన అవశ్యకతను నచ్చజెప్పేందుకు యీవేళ ఆంధ్ర ప్రదేశ్ శాసనసభా కాంగ్రెసుపార్టీ కార్యవర్గనిర్ణయించింది.

భిన్నవాదులు కాంగ్రెసు వాదులు కొందరి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసి తీవ్ర ఆక్షేపణీయ పదాలతో కూడిన నిరాధార తీర్మానాన్ని కావించడం, పైగాదాన్ని పత్రికలకు విడుదలచేయడంపట్ల శాసనసభా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం నిరసనను తెలియజరిచింది- ఈ రకంగా ఇప్పటికీ డా॥ చెన్నారెడ్డి ప్రభృతులు క్రమవ్యతిరేకముగా ప్రవర్తిస్తున్నందున రాష్ట్రంలోను భారతదేశంలోను కాంగ్రెసుప్రభుత్వం- కాంగ్రెసుపార్టీ చేస్తున్న కృషికి నీళ్ళు తోడడమే అవుతున్నదని భావించబడింది-

ఇంతకుమునుపు జరిగిన క్రమ వ్యతిరేక ప్రవర్తనలను గురించి కూడా ఎ-ఐ-సి-సి-కి తెలుపబడిందనీ అక్కడ ఏడాదినుండి అవిషయాలు పరిశీలనకు పడిఉన్నాయనీ కాగా ఉన్న విషయాలన్నింటినీ యథాతథంగా ఎ-ఐ సి-సి-కి వివరించి చర్యలుతీసుకోవలసిన అవశ్యకతను నచ్చజెప్పాలనీ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ శాసనసభా కాంగ్రెసుపార్టీల ప్రతిష్ఠనిలబెట్టేందుకు ఇదిఅవసరమనీ కూడా నిర్ణయింపబడింది-

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వ్యవహారం

ఒక ప్రతిపక్ష సవరణకు అనుకూలంగా అసెంబ్లీలో ఓటు చేసినందుకు శ్రీ ఎ- సి- సుబ్బారెడ్డిపై చర్యను తీసుకోకుండా ఉండడానికి శాసనసభా కాంగ్రెసు పార్టీ కార్యవర్గం నేడు నిర్ణయించింది. శ్రీ సుబ్బారెడ్డి తమ మాపణ కోరుకున్నారు తమాపణకోరిన పార్టీ క్రమశిక్షణ సంప్రదాయాలకు అనుగుణంగా శ్రీ సుబ్బారెడ్డి ప్రవర్తించారని-కార్యవర్గం భావించింది. —

ఆంధ్ర కేసరి ప్రకాశం స్మారకార్థం నిజాం కళాశాల సాలార్ జంగ్ హాలులో 16 వ తేదీ సాయంత్రము 6 గంటలకు ఇంగ్లీషులోఅంతర్ కళాశాల వక్తృత్వపోటీలు జరుపబడుతవి. దీనికి ఆర్ట్స్ అండ్ కామర్స్ సాయం కళాశాల విద్యార్థి సంఘం సారథ్యాన్ని వహిస్తున్నది.

నాగపూర్ మున్సిపల్ కౌన్సిలర్లకు గౌరవ వేతనం

సమావేశపు అలవెన్సు రు. 10 కాక నెలకు రు. 75 చొప్పున

నాగపూర్, డిసెం 4

నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ తన 57 గురు కౌన్సిలర్లకు నెలకు రు. 75 చొప్పున గౌరవ వేతనాన్ని ఇచ్చుటకు ప్రతి మీటింగుకు అటెండెన్స్ అలవెన్సుగా పది రూపాయలు ఇచ్చుటకు గతరాత్రి ప్రత్యేక సమావేశంలో తీర్మానించినది.

ఈ మున్సిపాలిటీ తనఉద్యోగులకు బొంబాయి ప్రభుత్వం ఇస్తున్నరేటుపై కరువు భత్యాన్నిగూడా ఇచ్చుటకు నిర్ణయించినది. ఇందువల్ల ఏటారు. 3 లక్షల 40 వేల ఖర్చు మున్సిపాలిటికి పెరుగుతుంది.

1959 జనవరిలో ఇక్కడ జరుగనున్న కాంగ్రెస్ మహాసభల సందర్భంగా ఎనిమిది రోజులు రోజుకు 20 లక్షల గ్యాలన్ల చొప్పున అభయంకర్ నగరమునకు అంబాజారి సరస్సు నుండి నీరు సరఫరా చేయుటకుగూడా మున్సిపాలిటీ నిర్ణయించినది.

కవుల్ని ప్రోత్సహించడానికే కృతిసమర్పణోత్సవాలు

శ్రీ నంబూరి శ్రీనివాసరావు 'అలలు' కావ్యాన్ని స్వీకరిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అభిభాషణ

(మా స్టాఫ్ విలేకరి)

హైదరాబాద్, డిసెంబర్ 4

కవి, రచయిత, నటుడు, గాయకుడు, హరిజననాయకుడు అయిన శ్రీ నంబూరి శ్రీనివాసరావు, ఎం. ఎల్. ఏ (శాసనసభ్యుల గూడెం) రచించిన "అలలు" [ఖండకావ్యం] నిన్న సాయంత్రం గాంధీ భవనంలోని ప్రకాశము హాలులో జరిగిన సభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి అంకితమివ్వబడింది. సభకు అఖిలభారత కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు (ఎం. పి) అధ్యక్షత వహించారు.

ముందుగా శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. సుబ్బరాజు ఆహ్వాన సంఘం తరఫున శ్రీ అల్లూరిని వేదికపైకి ఆహ్వానించారు. కృతిసమర్పణోత్సవ కార్యక్రమం వేదపఠనతో ప్రారంభమైనది.

శ్రీ నంబూరి శ్రీనివాసరావు "అలలు" ఖండ కావ్యాన్ని శ్రీ సంజీవరెడ్డికి అందజేసి ఆయనకు ఖద్దరు శాలువ కప్పారు తన "కావ్యకన్య"ను పరిచయం చేస్తూ రాజకీయ రంగంలో దిగి తీరిక లేని పనులతో సతమతమౌతూ అప్పుడప్పుడు సమయం లభించినప్పుడు యీ కావ్యాన్ని రచించానని చెప్పి యీ "హరిజన కన్య"ను స్వీకరించడానికి అంగీకరించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు, అందరి కొన్ని గేయాలను గంభీరంగా చదివి వినిపించారు.

శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు హాస్యధోరణిలో ప్రసంగిస్తూ శ్రీ సంజీవరెడ్డి యిప్పటికే చాల "కావ్యకన్య"లను స్వీకరించారనీ, అందువలన యిది బహుభార్యత్వం క్రిందికి వస్తుందేమోనన్నారు. యువకుడైన శ్రీ నివాసరావు రచనాశక్తి ప్రశంసిస్తూ ఆయనను ఆశీర్వదించారు [4 వ పేజీ చూడుడు]

గోవధను నిషేధిస్తూ వెంటనే బిల్లుతేవాలి

ప్రభుత్వానికి సికింద్రాబాద్ కార్పొరేషన్ విజ్ఞప్తి

సికింద్రాబాద్, డిసెంబరు 4

రాష్ట్రంలో గోవధను నిషేధిస్తూ త్వరలో ఒక శాసనాన్ని చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నేడు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించినది. డిప్యూటీ మేయర్ మహ్మద్ సిద్దికీ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈతీర్మానాన్ని బలపర్చిన శ్రీ రామచంద్రయ్య తదితరులు గోవధ నిషేధంవలన నిరుద్యోగులయ్యేవారికి వేరేపని చూపడం అవసరమన్నారు.

రెండు అధికార బిల్లులకు శాసనమండలి ఆమోదం

హైదరాబాద్, డిసెంబరు 4

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రిందకు వచ్చేరెండు తెలంగాణ జిల్లాలకుకూడా భూమిస్వాధీనకరణ సవరణ బిల్లును విస్తరింపజేస్తూ, జిల్లాబోర్డుల స్పెషలాఫీసర్ల గడువు డిసెంబరు 10 నుండి మరో ఏడాదిపాటు పొడిగిస్తూ నేడు రెండు అధికార బిల్లులను శాసనమండలి ఆమోదించింది.

ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు మొదటిబిల్లుపై ప్రసంగిస్తూ తెలంగాణ ప్రాంతంలో కూడా భూమి స్వాధీనకరణ 1953 లోనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు సందర్భంగా అమల్లోకి రావలసిఉందనీ కాని బిలు ఇప్పుడు ప్రవేశపెట్టబడిందనీ తెల్పారు.

శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి (కమ్యూ) సరైన నష్టపరిహారం మిస్తూ స్వాధీనపరుచుకున్న భూములవారికి పునరావాసం కల్పిస్తే చాలునన్నారు.

శ్రీ సిద్దారెడ్డి (కాం) 80 లక్షల ఎకరాల సాగుబడికి ఉద్దేశించబడిన యీ జాతీయ ప్రాజెక్టు ప్రయోజనాల ఏర్పాటు ముగిసిపోయే 23 గ్రామాలవారి సమస్యలను కూడా దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

శ్రీ జి. నరసింగరావు తర్కుజవాబిస్తూ యీ బిల్లు మూలోద్దేశం నష్ట పరిహారం కాదనీ పునరావాసానికి వేరే నిబంధనలున్నాయనీ వాటిని స్పెష

పంచాయతి సమితుల ప్రాంతంలో ఉపాధ్యాయుల దుస్థితి

హైదరాబాదు, డిసెం 4

ప్రభుత్వం సదుద్దేశంతో పరిపాలనా వికేంద్రీకరణ తలపెట్టిన నాటికిని, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ల చేతులలో అది ఎట్లు తప్పుదోవ పడుతుందో పంచాయతి సమితుల ప్రాంతాలలో జరిగిన యీ సంఘటనలు రుజువు పరుస్తాయి.

షాద్‌నగర్‌లో యిటీవల జిల్లా విద్యాశాఖాధికారి ఒక ఉపాధ్యాయుని నియమింపగా, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు ఆ నియామకాన్ని రద్దుచేసి తామకోరిన ఉపాధ్యాయుని నియమించాడు.

చిన్నరవల్లి గ్రామంలో ఒక ఉపాధ్యాయుని యింటికాళ్ళములను ఏదో స్పర్థలవలన యూత్‌క్లబ్ అధ్యక్షుడు ఉపాధ్యాయుడు లేని సమయంలో బ్రద్దలుకొట్టగ, అతడు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. వారికట్లు తెలియపరచినందుకై శిక్షగ, యూత్ క్లబ్ అధ్యక్షుని చర్యను సమర్థిస్తూ, షాద్‌నగర్ బి. డి. ఓ. ఆ ఉపాధ్యాయునికి 'షోకాజ్ నోటీసు' యిచ్చి వెంటనే యింకొగ్రామానికి తబాదిలా చేశాడు.

భోన్‌గిరు బ్లాకులో ఒక ఉపాధ్యాయుడు నిత్యము పోలీసు పటేలు ముందు హాజరవవలెనట

మేడ్‌చల్ పంచాయతిసమితి ప్రాంతంలో బి. డి. ఓ ఉపాధ్యాయులకు స్వల్పవిషయాలపై 'మెమో'లు పంపడం మామూలు అయింది. పంచాయతి సమితి ప్రాంతాలలో ఉపాధ్యాయులకు, బి. డి. ఓ ల అధికారములు తెలియక, జిల్లా విద్యాశాఖాధికారి పంచాయతి సమితులమధ్య సతమత మవుచూ వారి యిబ్బందులను యెవరితో విన్నవించుకోవలెనో తెలియుటలేదు.

భోన్‌గిరుతాలూకా ఉపాధ్యాయులు ఇటీవల ఒక కన్వెన్‌షన్ ఏర్పాటు చేసి సమితి ప్రాంతాలలో వారి కడగండ్లను చర్చించారు. పాఠశాలలు పార్టీ ప్రచారము సంఘర్షణల కేంద్రాలుగా మారరాదని, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పూర్ణస్వతంత్రుడుగ నుండవలెనని తీర్మానింపబడింది.

జాన్సీవాడా ఉపాధ్యాయ సంఘము, సమితుల ద్వారా ఉపాధ్యాయులకు కలుగుచున్న కష్టపరంపరను చర్చించింది. విద్యాశాఖ వైఖరిస్పష్టం కావందుకు విచారించుచు, ఉపాధ్యాయుల భవిష్యత్తు అంధకారంగా ఉండగలదంటూ తగు సూచనలను కేంద్ర సంఘమువకు నివేదించింది.

ఇటీవల హైద్రాబాద్ జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘము తాండూరులో కలిసినప్పుడు, పంచాయతి సమితి ప్రాంతాలలో అధికారుల కివ్వబడిన అధికారములను దుర్వినియోగము చేయక, రాజకీయాలకు దూరముగ మండు వాతావరణము సృష్టింపుమని విద్యాస్థాయిని హెచ్చు చేయుటకు కృషిచేయుమని, సమితి నిర్వాహకులను హెచ్చరించినది. ప్రభుత్వవికేంద్రీకరణను మరొక తీర్మానంలో అభినందించింది. ఉపాధ్యాయులకు ఇండ్లు లేక కొట్టములలో తరగతులు జరుగుచున్న గ్రామాలలో తగిన సౌకర్యములు కలుగచేయవలసిన బాధ్యత పంచాయతి సమితులపై నున్నదని సూచించింది.

30 నవంబరున షాద్‌నగర్ తాలూకా టీచర్స్ యూనియన్ ఆఫీసులో పంచాయతిసమితి ప్రాంతాల ఉపాధ్యాయుల సమస్యలను గురించి స్టేట్ టీచర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ శ్రీ కె. రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతను అత్యవసర సమావేశము జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ వి-పి-రాఘవాచారి నాటి సాయంత్రము షాద్‌నగర్ ఉపాధ్యాయులు సభలో వ్రసంగించుచూ ఉపాధ్యాయుల వారి కష్టములను ధైర్యముతో ఎదుర్కొనగలరని ఆశిస్తున్నామని, సమితి ప్రాంతముల ఉపాధ్యాయుల కన్వెన్‌షన్‌లు త్వరలో రాష్ట్రస్థాయిని ఏర్పాటు చేయబడగలవని ప్రకటించారు.

16 వ సంయుక్త వారము
ఆర్.ఆర్. పిక్చర్సువారి
కార్తవరాయనికథ
త్రైభాషా రామాన్సు
తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రమణారెడ్డి, గిరిజ, కన్నాంబ.
అలంకార్
సికింద్రాబాద్.
రీగల్
హైద్రాబాద్.
సెలక్టు
థియేటర్స్
ఆటలు: 2.30, 6-15, 9-30గం॥
[కర్నాటకఫిల్మ్స్ విడుదల]
(Trupix)

మహాముని మార్క్స్ పూర్వాపరాలు

"కార్ల్‌మార్క్స్ మహాశయుడు నా దృష్టిలో మహాముని పదవిని అలంకరించదగిన వాడు. ఆయనకు విజ్ఞానయుగం యొక్క పూర్ణాను భవం వుండివుంటే ఆయన సిద్ధాంతాలలో చాల మార్పు వ్రాయనేదని నా అభిప్రాయం. ఆయన తత్వాన్ని గూర్చి కొప్పగా ఆలోచన చేసేమనిషి. మార్క్స్ వలెనే మన పురాణ పురుషుడైన మనువు కూడా ఈ కాలానికి అక్షరాలా పనికి వస్తాడని నేనను కోను. అంతేగాక అతి వినయంగా నేను చెప్పదలచిన దేమంటే గాంధి సైతం అక్షరాలా నేడు మనకు ఉపయుక్తుడు కాజాలడు. విజ్ఞానం గాంధికి పిమ్మట ఎట్లా నడిచిందో గమనించి గాంధిని అనుసరించడం మన కర్తవ్యం."

--- వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 డిసెంబర్ 5

శుక్ర వారము

తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు

నూటయేబది సంవత్సరాల నిరంకుశ పరిపాలనక్రింద అణగి, నలిగిపోయిన తెలంగాణ జిల్లాలు ఆంధ్రప్రదేశ్‌లో మిక్కిలి వెనుకబడిన ప్రాంతాలు. ఈ నాటికిని తెలంగాణ రైతుమీద పన్నుల భారము యెక్కువ; ఆరోగ్యము, విద్య, రవాణాసౌకర్యాలుమిక్కిలి తక్కువ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యేర్పాటుజరిగినచో, యీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయమై ప్రత్యేకశ్రద్ధ తీసికొనబడి తగిన యేర్పాటు జరుగ గలదని ఉద్ఘాటించబడినది. అందుకొరకు ఆంధ్ర నాయకులు అనేకవాగ్దానాలు గావించియున్నారు. కాని గడచిన రెండు సంవత్సరాలలో యీ మార్గమున జరిగిన కృషి యేమంత చెప్పదగినది కాదు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము యేర్పాటు జరుగక పూర్వము, ప్రత్యేక తెలంగాణరాష్ట్ర వాంఛ గాఢముగా ప్రకటింపబడి, పెద్ద యెత్తున ఒక ఉద్యమము విజృంభించియుండెను. ఈ ఉద్యమానికి ప్రధానకారణము పెద్ద రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో చిరకాలమునుండి సర్వవిధాల వెనుకపడియున్న తెలంగాణ ప్రాంతాభివృద్ధి కొరకు తగినకృషి జరుగదేమోయను అనుమానము. ఈ అనుమానము నిరాధారము కాదని చెప్పుటకు కొన్ని నిదర్శనాలు మనమందు గోచరించుచున్నవి.

ఈ వారము ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఒక ప్రశ్నకుసమాధానము నిచ్చుచు ప్లానింగ్ మంత్రిగారు యిచ్చిన అంకెల వివరాలు గమనించదగినయున్నవి. ఈ అంకెల వలన గడచిన రెండు సంవత్సరాలలో తెలంగాణఅభివృద్ధికార్యక్రమాల కొరకు కేటాయించిన మొత్తములో చాల డబ్బుఖర్చు జరుగలేదని వెల్లడియగుచున్నది. ఇందుకు విరుద్ధముగా ఆంధ్ర జిల్లాలకు కేటాయించిన మొత్తము కన్న యెక్కువడబ్బు ఖర్చు జరిగినట్లు ప్లానింగ్ మంత్రిగారు యిచ్చిన వివరాలు ఋజువు చేయుచున్నవి. ఇందువలన తెలంగాణ ప్రజలలో తమ అభివృద్ధి పట్ల తగినశ్రద్ధ తీసికొనబడుటలేదను భావము కలిగినచో, ఆశ్చర్యపడవలసిన అవసరము లేదు. ఇందువలన పూర్వము వెల్లడి చేయబడిన అనుమానాలు మరింత బలపడినచో ఆశ్చర్యపడవలసిన అవసరము లేదు.

స్వయముగా ప్లానింగ్ మంత్రిగారు యీ సందర్భమున చేసిన వివరణలో తెలంగాణ అభివృద్ధి కొరకు గతసంవత్సరాలలో జరిగినపని సంతృప్తికరముగాలేదని అంగీకరించి యున్నారు. ఇందుకొరకు మంత్రిగారు కొన్ని కారణాలు తెలిపియున్నారు. కాని ఆ కారణాలు సంతృప్తికరముగా లేవు. తెలంగాణ అభివృద్ధిపట్ల కొంచెము శ్రద్ధ వహించినచో, మంత్రిగారు ప్రస్తావించిన ప్రతిబంధకాలను అధిగమించుట సులభముగా జరిగి యుండెడిది. ఈ ప్రతిబంధకాలను అధిగమించుట కొరకు తమ పక్షాన యేవిధమైన ప్రయత్నాలుచేయబడినవో మంత్రిగారు వివరించలేదు. ఏవో ప్రతిబంధకాలను పేర్కొని అందువలన అభివృద్ధి పనులు సక్రమముగాజరుగలేదని సమర్థించుటకు ప్రయత్నించుట సమంజసము కాజాలదు. తెలంగాణ ప్రాంతముమీద ప్లానింగ్ శాఖ నేతలు సవతి తల్లి ప్రేమను చూపినారని ఇందువలన వెల్లడియగుచున్నది. ఇది మిక్కిలి శోచనీయము. తెలంగాణ అభివృద్ధికొరకు చిత్తశుద్ధితో గట్టి ప్రయత్నము జరుగవలసియున్నది.

.....

కాలువ నీటి వివాదం

ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో భారత ప్రతినిధివర్గం చర్చ

వాషింగ్టన్, డిసె 4

సింధునదీ జలాల ఇండియా పాకిస్తాన్ ల మధ్య విభజనకు ప్రపంచ బ్యాంకుతో భారత ప్రతినిధివర్గం నిన్నటినుండి చర్చల ప్రారంభించినది

పాకిస్తాన్ ప్రతినిధివర్గం ఇంకా ఈచర్చలందు పాల్గొనుటకు ఇక్కడికి చేరుకోలేదు వచ్చేవారం రాగలదని భావింపబడుచున్నది.

భారత ప్రతినిధివర్గం 2గంటల సేపు బది అయిదు నిముషాలసేపు చర్చలు జరిపినది ప్రపంచ బ్యాంకు ఉపాధ్యక్షులు ఇల్లీ బ్యాంకు ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు- భారత ప్రతినిధివర్గంలో ఎన్-కె- గుల్‌హాటి, డాక్టర్ జె-కె- మల్‌హోత్రా లక్కాన్ రామ్‌లుకలరు-వీరంతా భారతప్రభుత్వ ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ అధికారులు-

ఈచర్చల అనంతరం విడుదలచేయబడినప్రకటనలో ఇప్పుడే జరుగుచున్న సంప్రదింపులగూర్చి ఏమీ చెప్పడం భావ్యం కాదని కనీసం ఒకవారం రోజులయినా ఈశాఖవ సీటి వివాదంపై సంప్రదింపులు సాగవచ్చునని సూచింపబడినది- రేపుగూడా భారత ప్రతినిధి వర్గం బ్యాంక్ అధికారులతో సంప్రదింపుల సాగించగలదు-

కృష్ణాడెల్టాలో ఈఏడు రెండవపంటకు నీరు

తుంగభద్ర రిజర్వాయర్‌నుండి వదలుటకు ప్రతిపాదన ఆమోదం

హైద్రాబాద్, డిసెంబరు 4

1958-59 సంవత్సరంలో కృష్ణా డెల్టా ప్రాంతంలోగల రెండవ పంటకు తుంగభద్ర రిజర్వాయర్‌నుండి నీరు వదలడానికి తుంగభద్ర కంట్రోలు బోర్డు ఒక స్కీమును ఆమోదించినది. రాష్ట్రశాసనసభలో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిమంత్రి కె-వి-నరసింగరావుగారు ఈ అంశాన్ని వివరించారు.

వి- విశ్వేశ్వరరావు (కమ్యూనిస్టు) ఈ అంశంపై సమాచారాన్ని కోరుతూ చేసిన ప్రతిపాదనపై సమాధానమిస్తూ బోర్డు ఈ ప్రతిపాదనను ఆమోదించినటుల అధికార సమాచారం అందగానే ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లుచేసి ఏయే ప్రాంతాల రైతులకు రెండవ పంటకు నీరు లభించగలదో తెలుపగలరు. ఈనీరు గుంటూరు పశ్చిమ గోదావరి కృష్ణాలకు లభించగలదు.

1953-54 నుండి కృష్ణాడెల్టా భూములందు రెండవపంట పండించడానికి తుంగభద్ర రిజర్వాయర్ నుండి తాత్కాలిక ప్రాతిపదికపై నీరు వదలబడుచున్నది.

ఏటా 50 లక్షల టన్నుల పెట్రోలియం వాడకం

న్యూఢిల్లీ, డిసెంబరు 4

ఇండియాలో ప్రస్తుతం ఏటా సుమారు 50 లక్షల టన్నుల పెట్రోలియం వాడకం అవుతోంది. ఇందులో సుమారు 4 లక్షల టన్నులు అస్సాంలోని దిగ్బాయ్ చమురు గనులలో ఉత్పత్తి అవుతోంది. ఇండియాలో పెట్రోలియం వాడకం ఏడాదికి సుమారు నూటికి 10 వంతుల చొప్పున పెరగగలదని అంచనా వేశారు. దేశానికి స్వీయ ప్రణాళిక అంతం నాటికి ఏడాదికి 70 లక్షల టన్నులు, తృతీయ ప్రణాళిక అంతం నాటికి ఏడాదికి 140 లక్షల టన్నులు పెట్రోలియం అవసరం అవుతుంది.

1931 నాటికి అస్సాం మైదానాలలోని మెరాక్, కపిల్ కాటియా, హుగ్రిజాన్ చమురు గనులలో ఉత్పత్తి అయే నూనెతోసహా దేశంలో ముడి చమురు ఉత్పత్తి ఏడాదికి 30 లక్షల టన్నులకు పెరుగగలదని అంచనా వేశారు. సాధ్యమైనంత త్వరలో కొత్త నూనె గనులను కనిపెట్టి, దేశంలో నూనెకు ఇంధన వాయువుకుగల గిరాకీని తీర్చడమే ఇండియా ప్రభుత్వపు ముఖ్య కర్తవ్యం.

ప్రయోగాత్మకంగా బావులు తవ్వడం చాలా ఖర్చుతో కూడినపని. నూనె పడికి లేదో తెలుసుకోడానికి కొన్నికొన్ని బావులను చాల లోతుకు తవ్వవలసి ఉంటుంది. ఒక్కొక్క బావి తవ్వకానికి 50లక్షల రూపాయలవరకు ఖర్చు అవుతుంది. తవ్వకం పనికి రాకపోతే మరో 50లక్షలు ఖర్చు అవుతుంది.

నూనె అన్వేషణకు ఎంత ఖర్చు అయినా, ఇండియా నూనె విషయంలో స్వయం పోషకత్వాన్ని సాధించడానికి సర్వవిధాలా కృషిచేయాలి త్వరలో చమురు గనులను కనిపెట్టలేక పోయినట్లయితే 1976 నాటికి నూనె దిగుమతుల కింద మనం 500 కోట్ల వరకు ఖర్చు పెట్టవలసి రావచ్చును ఇంత విదేశ ద్రవ్యాన్ని వినియోగించి పెట్రోలియం దిగుమతుల కింద వెచ్చపెట్టగల స్థితిలో లేము.

సిరియా ఇజ్రాయిల్ సైనికుల మధ్య ఘర్షణ

70 నిముషాలసేపు ఫిరంగి కాల్పులు

టెల్ అవీవ్, డిసెంబర్ 4

ఇజ్రాయిల్-సిరియా సరిహద్దులో పదిహేనవ పాడవున 70 నిముషాలసేపు తేలికపాటి శతఘ్నుల యుద్ధాన్ని నిలిపి యుద్ధవిరమణ పర్యవేక్షకులు జోక్యం కల్పించుకొని ఆపారు. తేనిలో ఈ ఫిరంగి కాల్పుల ఘర్షణ ఇంకా విస్తృతమయ్యేది-

తేరళ ప్రభుత్వ కార్యకలాపాలు

ప్రచారానికి ఢిల్లీలో సమాచార కేంద్రం

త్రివేంద్రం, డిసెం 4

కేరళ రాష్ట్రం, అక్కడి ప్రభుత్వ కార్యకలాపాలను గురించిన సమాచారాన్ని ప్రచారం చేయడానికిగాను న్యూఢిల్లీలో ఒక సమాచార కేంద్రాన్ని నెలరోల్పడానికి కేరళ ప్రభుత్వం నిర్ణయించినది. ఆ కేంద్రానికి ఇన్ ఛార్జిగా ఒక సమాచార ఆఫీసర్ ఉంటారు

బొంబాయి, మైసూర్‌ల సరిహద్దు వివాదం

సామరస్య పూర్వకంగా పరిష్కృతం కాగలదని ఆశ్చర్యం

బొంబాయి, డిసెంబరు 4

బొంబాయి, మైసూర్ రాష్ట్రాల మధ్యగల సరిహద్దు వివాదం సామరస్య పూర్వకంగా పరిష్కృతం కాగలదని తాము భావిస్తున్నామని ఎందుకనగా ఉభయ రాష్ట్రాలలోను కాంగ్రెసు మంత్రి వర్గాలు పనిచేస్తున్నాయని కాంగ్రెసు అధ్యక్షులు యు-ఎన్-ఢేబర్ ఇక్కడ అభిప్రాయపడినారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ మండల మరియు క్రియాశీల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గూడా ఈ వివాదం సంతృప్తికరంగా పరిష్కృతం కావాలని కాంక్షిస్తున్నదని శ్రీఢేబర్ అన్నారు- మధ్యతరగతి సహకార గృహనిర్మాణ సంఘాలకు ఆర్థిక సహాయం ఇచ్చేనిమిత్తం రిజర్వు బ్యాంక్‌లో ఒక విభాగాన్ని తెరచుటకు ప్రతిపాదన పరిశీలనలో కలదని తెలిపారు వీరు.

బర్లిన్ నగరాల పరిపాలనపై రష్యా ప్రతిపాదన

తూర్పు జర్మనీ పార్లమెంటు ఏకగ్రీవ ఆమోదం

బర్లిన్, డిసెం 4

తూర్పు జర్మనీ పార్లమెంటు బర్లిన్ నగరంపై నాల్గు రాజ్యాల ఆధిపత్యాన్ని రష్యాప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించింది.

బర్లిన్ నగరం తూర్పు భాగ పరిపాలనను తూర్పుజర్మనీ పూర్తి బర్లిన్ ప్రజల సంక్షేమం దృష్ట్యా సమర్థవంతంగా నిర్వహించడ మవుతుందని ఈ పార్లమెంటు ప్రకటించింది.

వ్యాయామ సమ్మేళనం

ఈ నెల 6, 7 తేదీలలో

హైద్రాబాద్, డిసెంబర్ 4

ఈ నెల 6,7 తేదీలందు హనుమాన్ వ్యాయామశాలలో హైద్రాబాదు వ్యాయామ సమ్మేళనం జరుగుతుంది- ఈ రెండురోజుల కార్యక్రమాలకు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కొండా లక్ష్మణ్ సహకారమంత్రి మెహదీ నవాజ్‌జంగ్ అధ్యక్షత వహించగలరు.

ఇండోనీషియాలోని డచ్ సంస్థలు

స్వాధీనపు బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

జకార్తా, డిసెంబర్ 4

ఇండోనీషియాలోని డచ్ వ్యాపార సంస్థలను జాతీయం చేసే బిల్లును నిన్న ఇండోనీషియా పార్లమెంటు ఆమోదించినది. ఈబిల్లును పార్లమెంట్‌లోని ఏ వర్గాలు నిరోధించలేదు. ఓటింగ్‌లో క్యాథలిక్ పార్టీ, మాడరేట్ ముస్లిం మస్జుమిలు పాల్గొనక తటస్థంగా ఉన్నాయి. వల్చిమన్యాగినీని స్వాధీనం చేసుకొనడానికి ఒక సంవత్సరం క్రితం ఉద్యమం ప్రారంభమైనప్పటినుండిడచ్ సంస్థలను ఇండోనీషియా ప్రభుత్వము స్వాధీనం చేసుకొన్నది.

మహబూబ్‌నగర్ తహసీల్ కచేరీ ఉద్యోగుల అక్రమాలు

మహబూబునగర్, డిసెం 4

స్థానిక తహసీల్ కార్యాలయములోని ఉద్యోగులు తమ అధికారాలను కూడా లక్ష్యపెట్టక తమ ఇష్టానుసారము ప్రవర్తిస్తున్నందున తాలూకాలోని ప్రజలకు చాలా యిబ్బంది కలుగుతున్నది. కొందరు ఉద్యోగులు నిర్భయముగా ప్రజలనుండి లంచాలు కోరుచున్నారట కొన్నిపైళ్లు దిద్దబడుతున్నట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా జనవాడి, బకాయ, కౌలు చార్లు భాగాలలోగల ఉద్యోగులను అడుగువారేలేరు ఈ శాఖలో ప్రస్తుతము జరుగుచున్న కొన్ని కేసులలోని పైళ్ళలో వీలునుబట్టి కాగితాలు మాయమైనట్లు తెలిసినది ఒకకేసులో గిర్దావర్ వ్రాసిన పంచనామా మాయమైనందున ఆ అభ్యర్థి పై అధికార్లు తెలుపుకొన్నాడట. గ్రామీణ పటేల్ పట్వారీలకు ఇచ్చే రికార్డులపై ప్రభుత్వ ముద్రవేయుటకయి అయిదు రూపాయిలు వసూలు చేయబడుచున్నది- గ్రామాలలోని కావలికార్లకు ప్రతి నెల ఇచ్చే ఆరురూపాయిలు సక్రమముగా ఇవ్వబడుటలేదు. సంవత్సరములో నాలుగైదు మాసములకు మాత్రము తమకు జీతము దొరికినదనియు మిగత మాసముల జీతము రాలేదని కొందరు కావలికార్లు పై అధికార్లకు తెలుపుకొన్నారట. కావలికార్లకు జీతాలు ఇచ్చే బిల్లులు తప్పులతో దిద్దబడినట్లు తెలిసినది.

ఈ తహసీల్ కార్యాలయములో కొంతమంది ఉద్యోగులు తమ ఉద్యోగ ప్రారంభంనుండి ఇంతవరకు ఇచ్చటనే పనిచేస్తున్నారు- వరి వరిహేను సంవత్సరములయినా వీరికి బదిలీలు కాకపోవడము చాలా శోచనీయంగా నున్నదని స్థానిక ప్రజలు అభిప్రాయపడుచున్నారు- ఈ ఉద్యోగులవల్ల తమకు కలుగుచున్న ఇబ్బందులను వివరిస్తూ తహసీల్ పరిస్థితిని గూర్చి ఒక మహజర్‌ను రెవిన్యూ బోర్డుకు పంపుటకయి కొంతమంది ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది.

జిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్ స్థాపన

